# తెలుగురా

## కాశీరాజు

తిమ్మన కవీంద్రుడు తూగుటుయ్యాలలో కూర్చుని ఏదో యోచిస్తున్నాడు, ఒక నాటి మధ్యాహ్నంవేళ. అప్పుడే ఆ భవన ప్రాంగణంలోనికి ప్రవేశిస్తున్న రామకృష్ణ కవి, పరధ్యానంగా వున్న తిమ్మన నుద్దేశించి, "కవీంద్రులు ఏదో యోచిస్తున్నట్టున్నారే!" అంటూ ఆయన నీ లోకంలోకి తెచ్చాడు.

"అబ్బే, మరేం లేదు, రా, ఇలా కూర్చో!" అంటూ ఉయ్యాల చూపించాడు తిమ్మన.

రామకృష్ణుడు ఉయ్యాలబల్ల మీద తిమ్మన కెదురుగా ఒక గోలుసుని ఆనుకుని కూర్చుని, "రాయలవారి విషయమేనా మీ రాలోచించేది?" అంటూ ప్రశ్నించాడు.

"అవును గాని, రామకృష్ణా! ప్రణయ కలహం ఇంతటి సమస్యగా పరిణమిస్తుందని అనుకోలేదు సుమా! ఎంత యోచించినా దీనికి పరిష్కార మార్గం తోచటం లేదు... పోనీ ఆ చిన్నాదేవి అయినా ఏం జరిగిందో సరిగా చెప్పదు కదా!"

"మీరు ఆ విడకి ఎంత గురువుగారైనా, ఆవిడతో అరణంగా వచ్చినంత మాత్రాన, ఆ చనువుతో ప్రేమరహస్య విషయాలు చెప్పగలదా? అందులోనూ రాయల వారితో వివాహమై ఎంతకాల మయింది?"

"ఎంతో కాలం అవలేని మాట నిజమేననుకో. కాని ఆరహస్యం ఎలా తెలుస్తుంది?"

"అంతా తెలుసుకున్నాను."

"ఆఁ, ఎలా తెలుసుకున్నావ్! అసలేం జరిగింది?"


"అబ్బే, మరేం లేదండి. తప్లగింజలో విత్యాపుగింజ! అసలు విషయం చెప్పటానికి కాదు ఆవిడ జంకినది, అది ఏ సమయంలో జరిగిందీ చెప్పటానికి సిగ్గుపడి వుంటుంది. నేను ఆవిడ చెలికత్తె మల్లికవల్ల అంతా తెలుసుకున్నాను."

"ఓహో! అలాగా! అసలు సంగతి చెప్పు—తర్వాత దానికి తెరిగి వాత పెడితే..."

"మీ దాకా వచ్చేవరకూ ఉంచానా! దానికి విరుగుడెప్పుడో వేశాను... ఆ సంగతి కేంగాని, అసలు జరిగింది యిది—

"ఒకనాటి పూర్ణిమ రాత్రి రాయలవారూ చినరాణీ జలక్రీడలకు దిగారట! ప్రభువు లెంత రసికులో అంత ఉత్సాహులు. నవ వసంతం వెన్నెలు పద్దిన ఉద్యానవనం, పద్మ సరోవరం, వెన్నెలరేయి — ఇవన్నీ ఉన్న ప్రణయ సామ్రాజ్యంలో నవయౌవన వయో విలాసిని అయిన ప్రియాంగనపిలుపు వారి ఉత్సాహాన్ని ద్విగుణీకృతం చేసింది. ఆ జలక్రీడల్లో వారికి సమయంకూడా తెలియలేదట. రాయలవారికి ఎన్ని భంగిమల్లో ప్రేయసి ముఖారవింద సౌందర్యం చూసినా తనివితీరక, అలసటలో ఎలా వుంటుందో చూద్దామనుకుని వుంటారు. ఊరికే అదేపనిగా ముఖంపై నీళ్ళు కొట్టసాగారట. దానికి తట్టుకోలేక ఆ సుకుమారి సరోవరం విడిచి అందెలు ఘల్లున మ్రోగుతూండగా వయ్యారంగా మెట్లెక్కుతో కులుకుతూంటే పాదంనుంచి పడే నీళ్ళు ప్రభువులపై పడ్డాయట. వెళ్ళిపోతూ చిన్నాదేవి రాయల వారిపై ఒక మందహాస విశిఖం విసిరిందట.

"ఆమె తనను నిర్లక్ష్యం చేసి వెళ్ళిపోతూందని ఆయనఅభిప్రాయపడ్డారు. వెళ్తూ ఆమె నవ్విన నవ్వు స్త్రీ సహజమైన గర్వానికి సూచన అని తలపోశారు. దానికి తగినట్టు ఆ రాత్రి అంతఃపురానికి ముందుగా తెలియజేయకుండా వెళ్ళారట. అప్పుడు తల్పంమీద పరధ్యానంగా పడుకునివున్న చిన్నాదేవి భర్తరాక గమనించి తొందరగా లేవబోయింది. దగ్గరగా వచ్చిన రాయల వారికి ఆమెపాదం తగిలిందట. వెంటనే



...యుని అలుక

...రాఘవరావు

"ఎంత నిర్లక్ష్యం!" అంటూ విసురుగి విస విసా వెళ్లిపోయారట. పాపం! యీవిడ తెల్లబోయి చూస్తూవుందట. ఈరోజా కనుకా ఆమెను ఆయన దర్శనమే లేదట. ఇదీ కథ" అని సవివరంగా చెప్పాడు రామకృష్ణకవి.

తిమ్మనకవి తల పంకిస్తూ "దీనికేదో విరుగుడు వేశానన్నావు ఏం చేశావేమిటి?" అని ప్రశ్నించాడు.

"మంచి విరుగుడే వేశాను. అయిదు శ్లోకాలు రచించి స్వయంగా తీసుకెళ్ళి చిన్నాదేవికిచ్చి రాయలవారికి వినవయ్యేలా చదవమన్నాను. వాటిలో ప్రభువు వారినితుమ్మెదగానూ, ఆమెను పుష్పంగాను చిత్రించాను. ఒక శ్లోకం మచ్చుకి వినిపిస్తాను చూడండి.

శ్లో॥ చరవ్యాం తే నవమంజరీషు
న షట్పదో గంధ ఫలీమ జిఘ్రత్
సాకిం నరమ్యా సచకిం నరంతా
బలీయసీ కేవల మీశ్వరాజ్ఞా.

(అన్ని పుష్పాల పరిమళాన్నీ అంగీకరించె తుమ్మెద సంపంగిపువ్వుమీద వ్రాలనంత మాత్రాన సంపంగి సౌరభం లేనిదీ కాదు తుమ్మెద సౌందర్యం తెలియనిదీ కాదు. బలీయమైన ఈశ్వరాజ్ఞవల్ల అలా జరుగుతోంది, అంతే-అని యీ శ్లోక భావం.)

శ్లోకం విని తిమ్మన, "ఈ సమస్య ఇలాటి వేదాంతాలతో పరిష్కారం కాదు. రామకృష్ణా!" అన్నాడు.

"అవుతుందో కాదో చూద్దురు గాని రాయల వారికి పాండిత్యం అంటే అభిమానం అపారం. ఈ శ్లోకాలు ఆవిడే రచించినట్టు చెప్పమని చెప్పాను." అన్నాడు రామకృష్ణుడు ఏదో ఘనకార్యం చేసినట్టు.

## 2

ఆ రాత్రి తిమ్మన్న రామకృష్ణు దర్శించి ఏమయిందని అడిగాడు. రామకృష్ణుడు ఓడిపోయినటు ముఖం పెట్టి, "మీరన్నది నిజమే రాయలవారు తామింక స్త్రీలమాటలతో గాని చతురోక్తులతో గాని మోసపోయేది లేదని చిర్రుబుర్రులాడారని మల్లిక వార్త తెచ్చింది" అన్నాడు.

"నేను చెప్పలేదా రామకృష్ణా! ఇలాటి అన్యాపదేశాలు కవితా కళా ప్రదర్శనానికే తప్ప, పెద్దపెద్ద సమస్యల్ని పరిష్కరించలేవు" అన్నాడు తిమ్మన.

"అయితే ఇంక అంతేనా, ఆ విషయం!" ప్రశ్నించాడు రామకృష్ణకవి.

"అంతే ఎందుకవుతుంది! బాగా యోచించి తర్వాత చెబుతాగా" అంటూ ఇంటికి వెళ్లాడు తిమ్మన.

తిమ్మన ఆ విషయాన్ని గురించి చాలా యోచించాడు. త్రోవ దొరకలేదు

అప్పుడాయన "పారిజాతాపహరణం" గ్రంథరచన చేస్తున్నాడు. దీపారాధన చేయగానే ఆ రాత్రి గద్య పద్యసంకలితంగా మధురమైన శైలిలో కొంతరచన సాగించాడు.

ఆయన కావ్యసీమలో శ్రీకృష్ణ భగవానుడు రుక్మిణీ సత్యభామల మధ్య పొందుకుదర్చటానికి నానాయాతన పడుతున్నాడు ఆఖరికి సత్యభామ కాలితాపు తినికూడా ఆమె అనుగ్రహాభిలాషి అయి బ్రతిమాలుకుంటున్నాడు.

ఆ సంఘటనను వర్ణిస్తూ వ్రాసిన పద్యాన్ని మరొకమారు చదువుకున్నాడు తిమ్మనకవి. గప్పున ఆయనకేదో భావం స్ఫురించింది. కన్నులు ఆనందంతో మెరిశాయి. ప్రణయకలహంలో సతమతమయ్యే శ్రీకృష్ణునికి రాయలవారికీ తేడా యేమీ లేదు.

ప్రస్తుతం చిన్నాదేవి కృష్ణరాయలమధ్య జరిగిన సంఘటన దృక్పథంలో ఉంచుకుని, అక్కడి సంఘటనలు చక్కగా తీర్చిదిద్దాడు—పట్టుదలతో గ్రంథరచన అచిరకాలంలోనే పూర్తి గావించాడు. రాయలవారి అనుమతిమీద మర్నాడు వారికి 'పారిజాతాపహరణం' అంకితం చేయ నిశ్చయించుకున్నాడు.

## 3

సాహితీ సమరాంగణ సార్వభౌములయి శ్రీకృష్ణదేవరాయలవారు ఆనాడు సంతిమ్మనకవీంద్ర విరచితమైన ప్రబం "పారిజాతాపహరణం" కృతినం దుంటారు. సభ కిటకిటలాడుతోంది, మం సామంతాదులతోనూ, పండిత ప్రకాండ



ఆంధ్రుల అభిమాన దినపత్రిక

ఆంధ్ర పత్రిక

తాజా వార్తలకు, విశేషాలకు,
నిష్పాక్షిక విమర్శలకు, వ్యాఖ్యలకు,
ఉత్తమ సారస్వత వ్యాసాలకు
ఆంధ్రపత్రిక చదవండి
నేడే చందాదారులుగా చేరండి.

చందా వివరాలు:

ఆదివారం సంచికతో సహా: సంవత్సర చందా 28 రూ. 6 మాసములకు 14 రూ.
3 మాసములకు 7 రూ. నెల చందా (పోస్టుద్వారా) రూ. 2.50.
(ఏజెంటుద్వారా) రూ. 2.40. విడిప్రతి .07 న. పై.
ఆదివారం ప్రతిక .13 న.పై. చందాలు ముందుగానే చెల్లించవలెను.

## ★ తెలుగురాయని అలుక ★

తోనూ.

వందిమాగధుల స్తోత్రాలతో రాయలవారు వచ్చి సింహాసనాన్ని అధిష్ఠించారు.

ఆ సభాంగణానికి ఇరువైపులా ఎత్తున వున్న అంతస్తులలో తెరచాటున, రాణులు, అంతఃపురాంగనలు ఆసీనులై వున్నారు. సభలో ముందు వరుసలో అష్టదిగ్గజాలు అనబడే కవివరులు కూర్చునివున్నారు. లక్షణంగా రాయలవారు "పారిజాతాపహరణం" కృతి అందుకున్నారు.

తరువాత ఆ గ్రంథం విన కుతూహలపడుతున్న సభ్యుల నడుమ కమనీయమైన తన కంఠస్వరంతో తిమ్మనకవీంద్రుడు గ్రంథం చక్కగా చదవసాగాడు. సభ్యులు మైమరచి వింటున్నారు. రాయలవా రానందపరవశులౌతున్నారు. పై అంతస్తులోనుంచి మధ్య తెర ఇటువైపునుండి తిరుమలదేవి, అటువైపునుండి చిన్నాదేవీ భర్త అయిన రాయలవైపు చూస్తున్నారు.

సత్యభామను శ్రీకృష్ణుడు బ్రతిమాలే ఘట్టంలో తిమ్మన చదువుతున్నాడు.—

మ॥ జలజాతాసన వాసవాది సురపూజా
భాజనంబై తన
ర్చు తాంతాయుధు కన్నతండ్రి శిర
మచ్చో వామపాదంబునం
దొలగందేసె లతాంగి యట్లయగు
కాంతుల్ నేరముల్ సేయ, నే
రలుకం జెందినయట్టి కాంత లుచిత
వ్యాపారముల్ నేర్తురే!

కథాగమనంలో లీనమైన రాయలవారు, ఆ సమయంలో తిమ్మన ఆ పద్యం చదివేసరికి, "అవురా! స్త్రీలెంత సాహసులు! శ్రీకృష్ణుడంతటివాడినే లెక్క చేయక సత్యభామ శిరస్సు తన్నిందట! పదహారు వేల చిల్లర భార్యలున్నా సత్యభామతో విసిగి లేచిపోక, "నీ కాలు నొచ్చెనే!" అంటూ బుజ్జగించి ఆమె అలుక తీర్చవలసినంత అవసరం ఆ మహానుభావుడికేమొచ్చింది!" అన్నారు.

అప్పుడు తిమ్మన, "ప్రణయ కలహాలలో ఎంతటి కలతలో రేపుతాయి. తమకేమిటి, నాకేమిటి, మరొకడికేమిటి—అది తప్పదు. అంతమాత్రాన విసిగి వెళ్ళిపోవటం రసిక ధర్మం కాదు ప్రభూ! అన్నీ తెలిసిన కృష్ణునకీ విషయం తెలియక కాదు, ఆ విధంగా ప్రవర్తించినది— నండి ప్రభూ" అంటూ మళ్ళీ తన పఠనం సాగించాడు

రాయలేదో మననం చేసుకుని పైఅంతస్తువైపొకసారి వీక్షించాడు. అదే సమయంలో తెరపక్కకి ఒత్తిగించి చూచి గులాబిపూవు వికసించినట్టు పెదవులు విచ్చి నవ్వింది చిన్నాదేవి. రాయలు తన సందర్శిత వదనం తిమ్మనవైపుకు తిప్పుకున్నాడు. తిమ్మన ఇది చూసినట్టే చూచి సమస్య పరిష్కారం అయినట్టు భావించి, మళ్ళీ పఠనం సాగించాడు.

మరికొంతసేపట్లో తిమ్మన ఆ నాటికి గ్రంథపఠనం ముగించాడు. రాయలాయనను అమూల్యమైన కానుకలతో సత్కరించాడు. పండితులూ, కవులూ—అంతా తిమ్మన కవీంద్రుని ప్రశంసించారు—అప్పటికి రామకృష్ణకవి ఒక్కడు తప్ప.

అప్పుడా నిండుకొలువులో తిమ్మన రామకృష్ణుని చూచి "నీ అభిప్రాయం ఏమిటి రామకృష్ణా! ఎలా వుంది రచన?" అన్నాడు, ఏ వంక పెట్టదల్చుకున్నాడో అని శంకిస్తూనే.

అప్పుడు రామకృష్ణకవి లేచి 'అద్భుతంగా వుంది తిమ్మకవి చంద్రా,

క॥ మా కొలది జానపదులకు
నీ కవనపుతీరు అబ్బునే కూపనటత్
భేకములకు నాకధునీ
శీకరముల చెమ్మ నందిసింగయ తిమ్మా!"

అన్నాడు. ఆ నాటికి కొలువు చాలించారు.

### 4

ఆ రాత్రి పండు వెన్నెలలో భవనోపరి తలంపై విహరిస్తున్నారు రాయలవారు, తిరుమలదేవీ చిన్నాదేవి సమేతులై. ఆ సమయంలో రాయలవారి అనుజ్ఞపై తిమ్మనకవి అక్కడికి తీసుకురాబడ్డాడు. రాయలవారి నమస్కారం అందుకుని కృష్ణార్పణం చేశాడు తిమ్మన.

"రాత్రివేళ పిలువనంపారు. విశేషం ఏమిటో?" అంటూ చిరునవ్వు లొలికించాడు తిమ్మన.

"మా చినదేవి సొక్కాలు కూడా కొన్ని పరిగ్రహించవలసివుంది మీరు ఆసుకవి!.." అంటూ నేది. "అది సరేగాని, పాపం! పరమాత్ముడైన కృష్ణుడికే తప్పలేదు భార్యల బాధ. ఆయన మనస్సు అంత కష్టపెట్టటమే కాకుండా, కాలి తాపునుకూడా పాలుచేసిన ఆ సత్యకేవిధి ఏ శిక్ష విధించాల్సివుంటుందో!' అన్నారు రాయలవారు.

"ఆ అవతారంలో స్వామివారికి అది సాధ్యం కాలేదు. ఈ అవతారంలో కృష్ణరాయసార్వభౌముడై నేటివరకు సతికి అనుగ్రహభాగ్యం లభించకుండేటట్లు శిక్ష విధించారు అని తిమ్మన అంటూవుండగా రాయలూ, రాణులూ నవ్వుకున్నారు.

కవిగారు కానుకలతో ఇంటికి వెళ్ళారు. రాయలవారి ఆనందం రాణులకు ఆహ్లాదం కలిగించింది ★